ప్రజాశక్తి

ఆదివారం 2 జులై 2023 | 5 | అనంతపురం





సిఎం పర్యటనా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్పీ తదితరులు

8న ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి - కళ్యాణదుర్గం

ఈనెల 8న కళ్యాణదుర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరై పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ముఖ్యమంత్రి పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ గౌతమి కోరారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల కో- ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎస్పీ శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ నిశాంత్ రెడ్డి, కళ్యాణ దుర్గం డిఎస్పి శ్రీనివాసులు తదితరులతో కలిసి మంత్రి శనివారం కళ్యాణదుర్గం లోని వివిధ ప్రాంతాలలో పర్యటించి సభ వేదిక, హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్ పరిసర ప్రాంతం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం, ధర్మవరం వైపున్న స్థలాలను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం లో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసే దిశగా పలు అంశాలపై చర్చించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో ఈనెల 8న రైతు దినోత్సవాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా 2022 ఖరీఫ్ కు సంబంధించి వివిధ పంటల బీమా కింద జిల్లాకు మంజూరైన రూ.211.80 కోట్ల రూపాయల నిధులను రైతులకు నేరుగా వారి ఖాతాలోకి జమ చేస్తారని మంత్రి తెలిపారు. ఈనెల 8న జరిగే ముఖ్యమంత్రి పర్యటనలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొంటున్నందున ప్రజలు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమాల్లో విజయంతో చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమాలు విజయవంతం చేయుటకు అన్ని శాఖ అధికారులు సమన్వయంతో సమిష్టి బాధ్యతగా పనిచేయాలని, ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పోలీసు శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో భాస్కర్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఉమామహేశ్వరమ్మ , ఆర్అండ్‌బి ఎస్ఇ బి ఓబుల్ రెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, డిఆర్‌డిఎ పీడీ నరసింహారెడ్డి, ద్వామా పీడీ వేణుగోపాల రెడ్డి, ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర , పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే 'జగనన్న సురక్ష'

కలెక్టర్ ఎం .గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి తెలిపారు. శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం అవగాహన సదస్సులో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసింహారెడ్డితో కలిసికలెక్టర్ పాల్గొన్నారు. అలాగే ఇదివరకే జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయా సచివాలయ పరిధిలో ఇంటింటి సర్వే చేపట్టిన మేరకు అర్హులైన వారికి మంజూరైన వివిధ రకాల జగనన్న సురక్ష ధ్రువపత్రాలను కలెక్టర్ ఈసందర్భంగా పంపిణీ చేశారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడుతూ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సేవలు ధ్రువ పత్రాల మంజూరు కు సంబంధించి సంతృప్తికరంగా ఉన్నాయా లేదా అనిఆరా తీశారు. అనంతరం జగనన్న సురక్ష క్యాంపు నిర్వహణ పనితీరును పరిశీలించి అధికారులకు, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ శనివారం నుంచి ఈనెల 24వ తేదీ వరకు జరిగే జగనన్న సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు అవసరమైన ధ్రువ పత్రాలను ఉచితంగా పొందాలని సూచించారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్దకే వాలంటర్లు, అధికారులు, గృహసారథులు, ప్రజా ప్రతినిధులు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రధానంగా పిల్లలకు అవసరమైన కుల, ఆదాయ తదితర ధ్రువ పత్రాలతోపాటు ఆధార్ కార్డు , రేషన్ కార్డులో మార్పులు, చేర్పులు ఆధార్ అనుసంధానం, రిజిస్ట్రేషన్ సేవలు తదితర 11 రకాల సేవలకు ఎలాంటి యూజర్ చార్జీలు లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక కారణాల మరే ఇతర కారణాలవల్ల అర్హులై ఉండి ఏదైనా పథకాలు అందకపోతే అలాంటివారు అధికారులను సంప్రదిస్తే వారికి లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకొని సమస్యలను పరిష్కరిస్తారని వివరించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలనే సదుద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. తొలుత వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తారని అలాగే ఎవరైనా కుటుంబాల నుంచి జగనన్నకు చెబుదాం/ స్పందన తదితర సమస్యల అర్జీలను ఇతర వివరాలను సేకరించి వందశాతం సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో విజయభాస్కర్, సర్పంచి పార్వతి, ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్, నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మసీదులపై రాజకీయాలు చేయడం సరికాదు

మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్‌మొద్దీన్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ప్రార్థనా మందిరాల వద్ద వైసిపి నాయకులు రాజకీయాలు చేయడం సరికాదని టిడిపి మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొద్దీన్ అన్నారు. శనివారం సంగమేష్ సర్కిల్‌లోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి నాయకులు ఇటీవల చేపట్టిన హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్ కె సాత్ కార్యక్రమంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ప్రచారాలు చేసుకోవాలంటే ఎక్కడైనా చేసుకోవచ్చని కానీ ఇందుకోసం మసీదులు వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సిఎం జగన్‌కి ముస్లిం సాంప్రదాయాలు తెలియకపోవచ్చు, కానీ వైసీపీ ముస్లిం నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఏమని అన్నారు. వైసిపి హయాంలో ముస్లింలకు ఏం మంచి జరిగిందని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అందరికీ ఇచ్చిన పథకాలే ముస్లింలకు కూడా ఇచ్చారని కొత్తగా ఇచ్చిందేమీ లేదని గౌస్ అన్నారు. ముస్లిం మత పెద్దలు కూడా ఈ విషయాన్ని గమనించి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా వ్యవహరించాలని కోరారు. మసీదులపై రాజకీయాలు చేయొద్దని సూచించారు.

అభ్యుదయవాది బ్యాంకు ఓబులేసు మృతి బాధాకరం

నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

ప్రజాశక్తి-ఉరవకొండ

అభ్యుదయ వాది, కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషి, విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఓబులేసు మృతి బాధాకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అన్నారు. ఈమేరకు శనివారం ఉరవకొండలోని నివాసంలో ఓబులేసు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాటాలు చేస్తున్నప్పుడు ఓబులేసు సిపిఎంకు, నాయకులకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. అంతేగాకుండా ఉద్యోగరీత్యా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన సేవలు అందించాలని కొనియాడారు. అభ్యుదయ వాది, కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషి మృతి చెందడం తీరని లోటన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల రంగయ్య, రంగారెడ్డి, జ్ఞానమూర్తి, మండల కమిటీ నాయకులు సీనప్ప, సిద్దప్ప, వినోద్, తదితరులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే విశ్వ నివాళి

బ్యాంకు ఓబులేసు (65) మృతికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నివాళులర్పించారు. ఓబులేసు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న విశ్వ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని ఓబులేసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు సిపి వీరన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కెవి రమణ, తదితరులు నివాళులర్పించారు.



ఓబులేసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరంగయ్య, నాయకులు



లబ్ధిదారునికి రాగులు, గోధుమపిండి పంపిణీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

రేషన్ కార్డుదారులకు బియ్యం, గోధుమ, రాగులు పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులకు బియ్యం, గోదుమ పిండి, రాగులను శనివారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ హాజరై సరుకుల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ ప్రాంతాల్లో కేజీ గోదుమ పిండి రూ.16కే పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. బియ్యం, రాగులు, జొన్నలు ఎండియు వాహనాల ద్వారా ఉచితంగా పొందవచ్చని తెలిపారు. చక్కర, గోధుమ పిండికి ప్రభుత్వం నిర్ధేశించిన ధర మాత్రమే చెల్లించి పొందాలని సూచించారు. సరుకుల నాణ్యతను కార్డుదారులను అడిగి జేసి తెలుసుకున్నారు. ఖచ్చితమైన తూకాలతో సరుకులు ఇవ్వాలని ఎండియు వాహనదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులకు ఉరితాళ్లే..

సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్

ప్రజాశక్తి-శింగనమల



ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులకు ఉరితాళ్లు వేసినట్లేనని సిపిఎం మండల కార్యదర్శి భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కళ్లుగప్పి ప్రభుత్వం దొడ్డిదారిన సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ భారం మోపుతోందన్నారు. దీనికితోడు వ్యవసాయ మోటార్లకు కూడా విద్యుత్ మీటర్లను బిగించేందుకు పూనుకోవడం బాధాకరమన్నారు. కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే ఇలాంటి జిమ్మిక్కులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి తలొగ్గుతున్న సిఎం జగన్ ప్రతినెలా వంటగ్యాస్ మాదిరి కరెంటు ఛార్జీలను పెంచుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించడంతోపాటు స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, సుంకన్న, ఆంజనేయులు, రామాంజనేయులు, రమేష్, శ్రీనివాసులు, మేకల పెద్దన్న, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, నాగరాజు, చెంగల్ ధనుంజయ, వెంకటనారాయణ, రాముడు, కుళ్లాయిస్వామి, గంపన్న, పెద్ద ఆంజనేయులు, అప్పా రాజు, దొడ్ల అయ్యప్ప, రామదాసు, రాముడు, కొండమ్మ పాల్గొన్నారు.

పంటలబీమాలో రైతులకు అన్యాయం

ప్రజాశక్తి-ఉరవకొండ



ఎడిఎ పద్మజాకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నాయకులు

వైఎస్ఆర్ పంటల బీమా పంపిణీలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉరవకొండలోని వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పంటల బీమా కేవలం పత్తి, చీనీ పంటలకు మాత్రమే ఇవ్వడంతో ఇతర పంటల సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలకు సరైన దిగుబడి రాక, ప్రకృతి వైపరీత్యాలతో జిల్లావ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరీ దారుణంగా మారిందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వ్యవసాయ అధికారులు గుర్తించి అన్ని రకాల పంటలకూ బీమా వర్తించేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా అధికారులతో పాటు ప్రభుత్వానికి పంపి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను, కలిసి వచ్చే ప్రజాసంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఉరవకొండ డివిజన్ ఎడిఎ పద్మజాకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు న్యాయమూర్తి సీనప్ప, సిపిఎం మండల నాయకులు సిద్ధప్ప, హెచ్.వెంకటేశులు, రైతులు వినోద్ కుమార్, వెంకటనారాయణ, తిప్పన్న, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

అరాచకపాలనకు చరమగీతం పాడుదాం

'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సుయాత్రలో టిడిపి నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కాలవశ్రీనివాసులు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్


ఒక్క అవకాశం ఇస్తే బతుకులు మార్చేస్తామని నమ్మించి అధికారం చేపట్టిన జగన్ పరిపాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందని ఈ అరాచక పాలనకు చరమగీతం పాడుదామని టిడిపి నాయకులు అన్నారు. టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ బస్సుయాత్ర అనంతపురం నియోజకవర్గంలో శనివారం కొనసాగింది.ఉదయం టిట్కో ఇళ్ల దగ్గర నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కలెక్టరేట్, చెరువుకట్ట, ఎన్టీఆర్ మార్గ్, సూర్యనగర్ రోడ్డు, కల్లూరి సుబ్బారావు మ్యూజియం, పీస్ మెమోరియల్ మాల్, ఎన్టీఆర్ మ్యూజియం, టవర్‌క్లాక్ మీదుగా ఎర్రనేల కొట్టాల, రాజీవ్ కాలనీ వరకు కొనసాగింది. అనంతరం టిడిపి అర్బన్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మాజీ మంత్రి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు కాలవశ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎవరూ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం బాగుపడుతుందన్న అంశంపై ప్రజలతో మమేకం కావడానికే బస్సు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం దగా పాలన చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలకు అమలుకు పొంతన లేదన్నారు. 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని గొప్పలు చెప్పి లక్ష గృహాలు కూడా నిర్మించలేదన్నారు. నగరంలో 7 వేల టిట్కో ఇళ్లు టిడిపి ప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి నిర్మిస్తే ఇంత వరకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. అనేక మంది అర్హులకు పింఛను ఇవ్వని దుస్థితి నెలకొందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీలు పెంచి భారాలు మోపుతున్నారని విమర్శించారు. ఈ సమర్థ పాలనకు చరమగీతం పాడాలన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ తమ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తే పూర్తి స్థాయిలో నడిపించలేని అసమర్థ పాలన సాగుతోందన్నారు. రూ.7 కోట్ల మ్యూజియం బిల్డింగ్ నిర్మిస్తే ఇంత వరకు ప్రారంభం కాలేదన్నారు. టిడిపి ప్రభుత్వం రాగానే ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి మినీ మ్యానిఫెస్టోను చూసి వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని అన్నారు. ఒక్క అవకాశం ఇస్తే ఇన్ని భారాలు మోపిన జగన్‌మోన్‌రెడ్డి ఇంకో అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని మరింత నాశనం చేస్తాడని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కళ్యాణదుర్గం ఇన్‌చార్జి ఉమా మహేశ్వరనాయుడు, టిడిపి జిల్లా పరిశీలకులు రమణారెడ్డి, ద్విసభ్య కమిటీ నాయకులు నరసానాయుడు, కేశవరెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, రాష్ట్ర నాయకురాలు శివబాల, నెట్టెం వెంకటేష్, దేవళ్ల మురళి, ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు డిష్.నాగరాజు, నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, టిడిపి మహిళా అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, స్వప్న, తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి

10,11వ తేదీల్లో కలెక్టరేట్ వద్ద నిరసన - సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంపుదల చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శకుంతల, రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం గణేనాయక్ భవన్‌లో ఈనెల 10, 11 తేదీల్లో కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న 36 గంటల నిరసన కార్యక్రమం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం జులై 10, 11 తేదీల్లో దేశవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక ఆందోళనలో భాగంగా కలెక్టరేట్ ఎదుట 36 గంటల నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కంటే మెరుగైన వేతనాలు అదనంగా చెల్లిస్తామని ఇచ్చిన మాటను నాలుగు సంవత్సరాల పరిపాలనలో అంగన్వాడీ వర్కర్ల వేతనాలు పెంచలేదన్నారు. వారి జీవితంలో ఆనందం దూరమైన పరిస్థితి నెలకొందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, మెనూ చార్జీలు పెంచాలన్నారు. వంట గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులను వెంటనే ఇవ్వాలని, వేతనాలు పెంచాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసనలకు అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, అంగనవాడి వర్కర్స్ యూనియన్ కోశాధికారి జమున, సిఐటియు నగర కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజ, ఇర్ఫాన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన పోస్టర్లను విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

నేరేడు రైతులకు ఎకరాకు రూ.50 వేలు పరిహారమిఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నేరేడు పండ్లు పండించిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఎకరాకు రూ.50 వేలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఏపీ పండ్ల తోటల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శివారెడ్డి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట వ్యాప్తంగా నేరేడు కాయలు 6 వేల ఎకరాల్లో జిల్లాలో 2 వేల ఎకరాలు, అన్నమయ్య చిత్తూరు జిల్లాలో ప్రధానంగా ఈ పంట ఎక్కువగా పండిస్తున్నారని తెలిపారు. ఔషధ గుణాలు ఉన్న నేరేడు కాయలు షుగర్, మూత్రపిండాల వ్యాధి నయం కావడానికి సహకరిస్తుందని చాలా మంది ఆరోగ్యం కోసం ఈ కాయలను తింటున్నారని తెలిపారు. ఈ సంవత్సరం వడగండ్ల వానలకు పంట నష్టం భారీగా జరిగిందన్నారు. ప్రభుత్వం నేరేడు రైతుల గుర్తించి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

గ్రంథాలయాలను పరిశుభ్రంగా ఉంచుదాం

గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు మందపాటి శేషగిరి రావు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మన గ్రంథాలయను పరిశుభ్రంగా ఉంచి అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు మందపాటి శేషగిరిరావు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనం- మన గ్రంథాలయం' కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రామా తదితరులతో కలిసి స్థానిక గ్రంథాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. తాను స్వయంగా బండలు తుడిచి ఆదర్శంగా నిలిచారు. అనంతరం జిల్లా గ్రంథాలయం, మహిళా గ్రంథాలయాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయ పర్యావరణం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడారు. మనం మన గ్రంథాలయం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మొదటి శనివారం చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అనంతరం ఆయనకు జిల్లా గ్రంథాలయ ఉద్యోగుల సంఘం తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఎల్.ఎం.మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, కేంద్ర గ్రంథాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది రామాంజనమ్మ, మల్లి, బాలచంద్ర, ఉద్యోగ సంఘ నాయకులు కమ్మన్న, శ్రీనివాసులు, రవికుమార్ నాయుడు, ప్రతాప్ రెడ్డి, రామాంజనేయులు, ఇంతియాజ్ అహమ్మద్, బాషా, కావేరి తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయాన్ని శుభ్రం చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి, సిబ్బంది

చినుకు జాడ కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా అంటూ నిత్యం కరువు నిలయంగా చెప్పుకుంటారు. అటువంటి ప్రాంతంలో వాతావరణంలో వచ్చిన మార్పుయో...ఏమోగాని గడిచిన మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాధారణం కంటే అధికంగానే వర్షాలు పడుతూ వచ్చాయి. దీంతో కరువు ఛాయలు ఈ కాలంలో తక్కువగానే కనిపించాయని చెప్పవచ్చు. చెరువుల్లోనూ నీటి ఛాయలు కనిపించాయి. వరుసగా పడుతుండటంతో భూగర్భ జలమట్టం సైతం పెరిగింది. దీంతో ఆకాశం వైపు రైతులు ఎదురు చూసే పరిస్థితులు పెద్దగా కనిపించలేదు. అయితే ఈ ఏడాది మాత్రం సీజన్ ఆరంభం నుంచే వర్షాభావ పరిస్థితులు కనిపిస్తుండటం రైతుల్లో గుబులు మొదలవుతోంది. తిరిగి పాతరోజులు రానున్నాయన్నా అన్న ఆందోళన నెలకొంది. వర్షాభావం, కరువు తిరిగి రాబోతున్నదా అన్న గుబుల నెలకొంది. జూన్‌లోనే సీజన్ ఆరంభమైంది. తొలి మాసంలోనే వర్షాభావం నెలకొంది. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 61.7 మిల్లీమీటర్లు అనంతపురం జిల్లాలో కురవాల్సి ఉండగా 45.8 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయింది. సత్యసాయి జిల్లాలో 67.6 మిల్లీమీటర్లకుగానూ 53.5 మిల్లీమీటర్లు మాత్రమే నమోదయింది. రెండు జిల్లాలోనూ సాధారణం కంటే తక్కువ వర్షాపాతం నమోదయింది. రెండు చోట్ల ఇదే రకమైన



వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. జులై మాసం వేరుశనగ సాగుకు మరింత అనువైన సమయం. ఈ మాసంలోనూ వాతావరణ పరిస్థితులు వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. జిల్లాలో బలమైన ఈదురు గాలులు నెలకొంటున్నాయి. కారుమబ్బులు కమ్ముకుని వచ్చినా చినుకు జాడ కనిపించడం లేదు. అనంతపురం జిల్లాలో 14 మండల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉండగా ఆరు మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సత్యసాయి జిల్లాలో పది మండల్లాల్లో వర్షాభావం, ఎనిమిది మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సీజన్ ప్రారంభమైనా వర్షాలు సక్రమంగా లేకపోవడంతో వేరుశనగ సాగు చేద్దామా వద్దా అన్న మీమాంస రైతుల్లో నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 18 లక్షల ఎకరాల వరకుంటుంది. ఇందులో అత్యధికంగా వేరుశనగ పంటయే. 12 లక్షల ఎకరాలకుపైగా వేరుశనగ పంటయే వర్షాధారం కింద సాగవుతుంది. మంచి పదును అవుతే రైతులు విత్తనం విత్తుకునేందుకు సిద్ధంగానున్నారు. కాని పదును కాక ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇదే సమయానికి మంచి వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు సాగు చేసుకున్నారు. పోయినేడు అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దానికి సంబంధించిన పంటలబీమాను ప్రభుత్వం రెండు రోజుల క్రితం ప్రకటించింది. రూ.211 కోట్లు జిల్లాకు వచ్చింది. దీన్ని రైతుల ఖాతాల్లో ఈనెల ఎనిమిదవ తేదిన వేయడానికి అనంతపురం జిల్లాకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. అయితే ఈ పరిహారం ఏ మాత్రం సరిపోదని, రైతులు అత్యధిక మంది అధిక వర్షాలతో పంటలు నష్టపోయి ఉన్నారని, రైతులందరికీ పరిహారం ఇవ్వాలని రైతు సంఘాలతోపాటు, వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. జిల్లాలో ఈ సమస్యతోపాటు విద్యుత్ ఛార్జీల పెంపుపైనా వామపక్షాలు ఆందోళనబాట పట్టాయి. ఈ వారంలో జిల్లాలో పెద్దఎత్తున వామపక్షాలు నిరసన చేపట్టాయి. రాబోయే రోజుల్లోనూ ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించాయి. ఈ టిడిపి బస్సు యాత్ర ఈ వారంలోనూ కొనసాగుతోంది.



సెల్ఫీ ఛాలెంట్ విసురుతున్న టిడిపి నాయకులు

తాగునీటి సమస్య తీరేదెన్నడు..? : టిడిపి

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యను ఎప్పుడు పరిష్కరిస్తారని టిడిపి నాయకులు ప్రశ్నించారు. శనివారం పట్టణంలోని గుత్తి- అనంతపురం రోడ్డులో నత్తనడకన సాగుతున్న మిడ్ పెన్నార్ ప్రాజెక్టు పనుల వద్ద టిడిపి నాయకులు సెల్ఫీ తీసుకుని అధికార పార్టీ నాయకులకు ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా టిడిపి మండల, పట్టణ కన్వీనర్లు బర్దివలి, రవిశంకర్‌గౌడ్ గుత్తి పట్టణం, ఆర్ఎస్ ప్రాంతాల్లో శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం అప్పటి టిడిపి ప్రభుత్వం దాదాపు రూ.170 కోట్ల నిధులతో అప్పటి ఎమ్మెల్యే ఆర్.జితేంద్ర గౌడ్ మిడ్‌పెన్నార్ ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లు గడిచిన ప్రాజెక్టు పనులను పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడుతుంటే ప్రజాప్రతినిధులు, అధికారులు చోద్యం చూస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని ప్రాజెక్టు పనులు పూర్తిచేసి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బి.శ్రీనివాసులు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కె.గోవిందు, నాయకుడు బెస్త పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని బాలుడికి గాయాలు

రాయదుర్గం : గుమ్మగట్ట మండలం కేపీ.దొడ్డి గ్రామానికి చెందిన నాలుగేళ్ల మోహన్ మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన గొల్ల చిత్తయ్య భార్య శనివారం సాయంత్రం వంట చేస్తుండగా మోటార్ బైక్ కోసం నిల్వ ఉంచిన పెట్రోల్ బాటిల్‌ను కుమారుడు మోహన్ తీసుకుని వచ్చాడు. దీంతో అక్కడ వంట చేసే పొయ్యి దగ్గరికి పెట్రోల్ బాటిల్ తీసుకురావడంతో వేడికి మంటలు అంటుకుని బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే బాలుడిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

తాడిపత్రి రూరల్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద శనివారం పట్టుకున్నట్లు సెబ్ ఇన్స్‌పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా పెన్నానది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 18 టన్నుల ఇసుకతో అనంతపురం వెళ్తున్న టిప్పర్‌ను పట్టుకుని డ్రైవర్ శ్రీనివాసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి టిప్పర్‌ను సీజ్ చేసి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

డ్రిప్‌వైరు చోరీ

పుట్లూరు : ఏడు కట్టల డ్రిప్ వైరు చోరీ జరిగిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన నాగలింగేశ్వర్‌రెడ్డి తమ పొలంలో డ్రిప్పు చేసుకునేందుకు శుక్రవారం డ్రిప్పు వైరు కట్టలు, పైపులు వేసుకునాన్నడు. సాయంత్రం వరకూ పని చేసి కొన్ని కట్టలు, డ్రిప్పు వైరు పరిశారు. మిగిలిన కట్టలను తోటలో ఉంచి వచ్చారు. విషయం తెలుసుకున్న గుర్తు తెలియని దుండగులు డ్రిప్పు వైరు కట్టలను దోచుకెళ్లారు. ఉదయం తోటక వెళ్లిన నాగలింగేశ్వర్‌రెడ్డి చోరీ చేసిన విషయాన్ని గమణించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సిఐ, ఎస్ఐకి సన్మానం

ప్రజాశక్తి-గుత్తి

రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం.వెంకటరామిరెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ బి.రామకృష్ణారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. స్థానిక పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో గుంతలపడి ప్రమాదాలు జరుగుతుండడంతో సిఐ,ఎస్ఐలు చొరవ తీసుకొని గుంతలు పూడ్పించి చదును చేయించారు. అలాగే రజాపురం గ్రామ సమీపంలో 67వ జాతీయ రహదారులు పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో ఎర్రమట్టితో జెసిబి ద్వారా చదును చేయించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. దీంతో రాయలసీమ విమోచన సమితి నాయకులు సిఐ,ఎస్ఐలకు శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాయలసీమ విభజన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో పెరిగిన జనాభా దృష్ట్యా రూరల్ పోలీస్ స్టేషన్, గుత్తి ఆర్ఎస్‌లో అవుట్‌పోస్ట్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విమోచన సమితి నాయకులు కాశీరావు, గురుశంకర్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, కోటేశ్వరరావు, హరిప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సిఐ, ఎస్ఐని సన్మానిస్తున్న రాయలసీమ విమోచన సమితి నాయకులు

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

ప్రజాశక్తి అనంతపురం

నగరంలోని ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో 101వ అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత సహకార జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సహకార బ్యాంకు రైతులతోపాటు అట్టడుగు వర్గాల వారికి విశేష సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతోందన్నారు. అమూల్ సంస్థ సహకార రంగానికి ఎంతో చేయూతనిస్తూ దేశంలో అతిపెద్ద సహకారంగ సంస్థగా ఆవిర్భవించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీనియర్ అధికారులు, ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండంచెల వ్యవస్థ రావాలి

సహకార బ్యాంకుల దినోత్సవం సందర్భంగా రెండంచుల వ్యవస్థగా కోరుతూ శనివారం మధ్యాహ్నం భోజన విరామంలో బ్యాంకు సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు రుశేంద్రబాబు, మనోహర్ బాషా, సుఖదేవబాబు, భరత్ కుమార్ మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం మూడంచెలుగా ఉన్న సహకార బ్యాంకుల వ్యవస్థను రెండంచుల వ్యవస్థగా ప్రభుత్వం మార్చాలని డిమాండ్ చేశారు. తద్వారా రైతులపై వడ్డీ భారం తగ్గుతుందన్నారు. ఇదివరకే 14 రాష్ట్రాల్లో నిర్ణయించిన వ్యవస్థ అమలవుతోందని మన రాష్ట్రంలో కూడా అమలు చేసే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, సంజయ్‌రామ్, మల్లికార్జున, శంకర్, మధు, భారతి, సునీత, చంద్రమౌళి, అనంతరామరాజు, నంజుండయ్యస్వామి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సహకార బ్యాంకు ఉద్యోగులు

ఎఆర్ కానిస్టేబుల్ మృతికి నివాళి

అనంతపురం క్రైం : అనారోగ్యంతో మృతిచెందిన ఎఆర్ కానిస్టేబుల్ ఎం.భాస్కర్‌రెడ్డి మృతికి ఎస్పీ కె.శ్రీనివాసరావు శనివారం నివాళులర్పించారు. ఇందులో భాగంగా ఎఆర్ కానిస్టేబుల్ ఎం.భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని స్థానిక పోలీస్ క్వార్టర్స్ లో సందర్శనార్థం ఉంచారు. ఇందులో భాగంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని సూచించారు. నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం గోవిందుపల్లికి చెందిన ఎం.భాస్కర్ రెడ్డి 1990 సంవత్సరం పోలీసు శాఖలో చేరారు. ఈయనకు భార్య విజయవాణి, కూతురు సాయి ఆశ్రిత, కుమారుడు దీపక్ రెడ్డి ఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం మృతిచెందారు. అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. అంత్యక్రియలకు ఎస్పీతోపాటు అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, ఎం.హనుమంతు, డీఎస్పీ ప్రసాదరెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, తేజ్‌పాల్, తదితరులు వెళ్లారు.



ఎఆర్ కానిస్టేబుల్‌కు నివాళులర్పిస్తున్న ఎస్పీ కె.శ్రీనివాసరావు, సిబ్బంది

నేటి నుంచి భీమలింగేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు



ఉరవకొండ : విడపనకల్ మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో వెలిసిన సుప్రసిద్ధ వేములవాడ భీమలింగేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్నట్లు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న మండల పరిధిలోని హంచనాహల్ గ్రామం నుంచి భీమలింగేశ్వర స్వామి అడ్డపల్లికి ఊరేగింపు, 3న బిందు సేవాపూజ, గ్రామ పూరవీధుల్లో ఊరేగింపు, 4న సాయంత్రం మూడు గంటలకు రథోత్సవంపై ఐదు కలశాలు ఉంచుట, 5న తెల్లవారుజామున ఉచ్చాయం, సాయంత్రం 4 గంటలకు రథోత్సవ వేడుకలు, 6న సాయంత్రం 4 గంటలకు కుడుముల ఆట, రాత్రి 8 గంటలకు గరుడోత్సవం, 7న సాయంత్రం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. కాగా గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకుల సహాయ, సహకారాలతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సర్పంచి సుశీలా ఉమాశంకర్, ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి తెలిపారు. రథోత్సవానికి వచ్చే భక్తులకు మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు.

నేడు శింగనమల నియోజకవర్గంలో టిడిపి బస్సుయాత్ర

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

శింగనమల నియోజకవర్గంలో ఆదివారం 'భవిష్యత్‌కు భరోసా' బస్సుయాత్ర ప్రారంభం కానున్నట్లు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు అలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు గార్లదిన్నె మండలం ఇల్లూరు చెన్నకేశవస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి 10:50కు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్రను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తర్వాత కల్లూరులో 11:30కు టిడిపి హయాంలో నిర్మించిన షాదీఖానా వద్ద సెల్ఫీ, తర్వాత 11:50కు అక్కడే నీలం సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి 12:10కు ఇండోర్ స్టేడియం వద్ద సెల్ఫీ, ఎగువపల్లి సమీపంలో 12:25కు ఆగిన హెచ్ఎల్‌సి కాలువ ఆగిఎన పనుల వద్ద సెల్ఫీ, వైఎల్అర్ ఫంక్షన్ హాల్‌లో 1 గంట నుంచి 2:30 గంటల వరకు రైతులతో సమావేశం ఉంటుందన్నారు. భోజన విరామం అనంతరం 4 గంటలకు బస్సుయాత్ర తిరిగి ప్రారంభమై గార్లదిన్నె-అనంతపురం హైవే ఎన్‌టిఆర్ మార్గ్ మీదుగా ముసలమ్మ కట్ట సమీపంలోని ఇసుక డంప్ వద్ద సాయంత్రం 5 గంటలకు సెల్ఫీ, 5:15కు తాడిపత్రి-అనంతపురం రోడ్డు వద్ద సెల్ఫీ అనంతరం 5:30కు బుక్కరాయసముద్రం పంచాయతీ కార్యాలయం సమీపంలో రచ్చబండ, రాత్రి 8గంటలకు బుక్కరాయసముద్రంలో పల్లె నిద్ర ఉంటుందని తెలిపారు.

ఘనంగా ప్రపంచ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

వైద్యులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనిదని, సమాజానికి ఎంతో ఆదర్శంగా నిలిచాయని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. శనివారం ప్రజారోగ్య వేదిక, ప్రజారోగ్య పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ డే నిర్వహించారు. మెడికల్ కళాశాల ఫోరెన్సిక్ ల్యాబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలో ప్రజలకు వైద్య సేవలు అందించిన వైద్యాలకు సన్మానం చేశారు. సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ న్యూరో సర్జన్ భాస్కర్, వి. రామిరెడ్డి, కరోనా కాలంలో రోగులకు ఆహారం అందించిన లాల్‌బాషా, ఆదరణ సేవా సమితి శేఖర్‌లకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండయ్య, డాక్టర్ ప్రమాద్, డాక్టర్ ప్రభాకర్, ప్రజారోగ్య వేదిక రాష్ట్ర నాయకులు ఏజి.రాజమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మెడికల్ రెప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు మనోహర్, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : జాతీయ వైద్యుల దినోత్సవం గుత్తిలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పట్టణంలోని కనిష్క హెల్త్ కేర్ సెంటర్ లో డాక్టర్ ఎస్.కృష్ణ ప్రసాద్, డాక్టర్ బికె. జయశ్రీని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర పెన్షనర్ల సంఘం మండల అదనపు కార్యదర్శి జన్నే కుళ్లాయిబాబు, విశ్రాంత ఎఎస్‌డబ్ల్యూఓ జి.శామ్యూల్, ఆర్టీసీ విశ్రాంత ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ భీమలింగప్ప, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ కోశాధికారి టి.సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు : సమాజంలో ప్రజలకు వైద్యం అందిస్తూ ప్రాణాలను నిలుపుతున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ రిటైర్డ్ మెన్ పెన్షనర్స్ అసోసియేషన్ సెక్రటరీ, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకప్ప కొనియాడారు. శనివారం పట్టణంలోని రైల్వే ఆసుపత్రి ఆవరణలో డాక్టర్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులను రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకప్ప, ఆసుపత్రి సిఎంఎస్ ప్రభావతి, గజలక్ష్మి, వైద్య బృందం పాల్గొన్నారు.



అనంతపురంలో వైద్యురాలిని సన్మానిస్తున్న దృశ్యం



గుంతకల్లులో వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

పంటలబీమా జాబితా ప్రదర్శన

నార్పల : ఖరీఫ్-2022 సంబంధించిన పంటల బీమా పొందిన రైతుల జాబితాను ఆయా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి చెన్న వీరాంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3వ తేదీ వరకూ సామాజిక తనిఖీ నిమిత్తం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలుంటే తమకు తెలియజేస్తే విచారించి తిరిగి మరోసారి జాబితాను పంపుతామన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ఉరవకొండ : మండల పరిధిలోని బూదగడి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న వెంకట్ ప్రభు, గీతావాణి, గాయత్రిని శనివారం స్థానిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులను నేర్పించారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గాయత్రి, సరస్వతి, గ్రామపెద్దలు భీమేష్ బాబు, శ్రీనివాసులు, బాలకృష్ణ, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి

ఉరవకొండ : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని రాకెట్ల తండాలో రూ.8లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అంతకుముందు గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాలను అమలు చేయడంతోపాటు మరోవైపు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తున్నాడన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు, డ్రెయినేజీలు, ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఎంపిపి చందా చంద్రమ్మ, జెడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపిపిలు శ్రీనాథ్‌రెడ్డి, నరసింహులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మోపిడి, లత్తవరం సర్పంచులు సిద్ధార్థ, వంశీ, జేసిఎస్ కన్వీనర్ అసీఫ్, నాయకులు రాకెట్ల నాగరాజు, శ్రీనివాసులు, తండా సీనానాయక్, చంద్రానాయక్, హోసూరు నాయక్, ఓంప్రకాష్, రామన్న, మధు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-శింగనమల

మండల కేంద్రంలోని బోయ వీధికి చెందిన టిడిపి కార్యకర్త బోయ ఓపన్న మృతిచెందడంతో విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ముందుగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి.వెంకటేష్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కె.రాముడు, కాయల సురేష్‌యాదవ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్, విజయ్, యక్కలూరు రాముడు, తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న దండు శ్రీనివాసులు

'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో పాల్గొన్న 'డేగల'



బస్సుయాత్రలో పాల్గొన్న డేగల కృష్ణమూర్తి

ప్రజాశక్తి-శింగనమల

టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తు గ్యారెంటీ బస్సుయాత్రలో ఆ పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పాల్గొని సంఘీభావం తెలిపారు. శనివారం అనంతపురం నియోజకవర్గంలో బస్సుయాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా టిడిపి ప్రభుత్వ హయంలో చేపట్టిన టిడ్కో ఇళ్లు, సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి, ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ క్యాంటిన్ల వద్ద టిడిపి నాయకులు సెల్ఫీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మాసుల చంద్రమోహన్, పెద్దనాగముని, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు నరేంద్రకుమార్‌యాదవ్, మాజీ ఎంపిటిసి చిక్కాల చంద్రాయుడు, టిడిపి బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కొయ్యగుర పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ప్రమోషన్లలో అసంబద్ధాలను తొలగించాలి

అనంతపురం కలెక్టరేట్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల ప్రమోషన్‌లో ఏర్పడిన అసంబద్దాలను తొలగించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు డిఇఒ సాయిరాంను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లలో సీనియారిటీ లిస్టు ప్రకటించకముందే ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రస్తుతం పని చేస్తున్న ప్రధానోపాధ్యాయుల వివరాలు, అడక్షిని ప్రకటించిన తరువాతనే ఫైనల్ సీనియారిటీ లిస్టు ప్రకటించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ నాయకులు శివరుద్రప్ప, చంద్రశేఖర్, రామక్రిష్ణ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

శిల్పారామంలో నేడు సాంస్కృతిక కార్యక్రమాలు

అనంతపురం : స్థానిక శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు ప్రదర్శన నిర్వహించనున్నట్లు పరిపాలన అధికారి కృష్ణప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకూ వాయిద్య సమ్మేళన సంగీత విభావరి ఉంటుందన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

ప్రజాశక్తి-గుంతకల్లు

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 25వ సచివాలయం పరిధిలో ఉన్న భాగ్యనగర్‌లో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ స్టాళ్లను ఎంపి, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న పాలనలో సుస్థిర జీవనోపాదుల కల్పనలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తోందన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని మరింత ఆర్థికాభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్.భవాని, కమిషనర్ వి.మల్లికార్జున, మెప్మా టిపిఆర్ఒ మోహన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు ఎన్.రామలింగప్ప, జింకల రామాంజినేయులు, మెప్మా సిఎంఎం భవాని, డిఇ కాటమయ్య, సిఓలు, తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ స్టాళ్లను ప్రారంభిస్తున్న ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

విద్యార్థులకు త్వరగా టిసిలు ఇవ్వాలి : ఎస్ఎఫ్ఐ

గుత్తి : జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులను వేధించకుండా ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు (టిసి) ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పట్టణంలోని జిల్లా ఉప విద్యాధికారి కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు, హెచ్‌ఎంలు విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారి కార్యాలయం నుంచి టిసి పుస్తకాలు రాలేదని కాలయాపన చేస్తున్నారన్నారు. చాలామంది విద్యార్థులు గురుకుల పాఠశాలలు కళాశాలల్లో అడ్మిషన్ కోసం బీసీల కోసం పాఠశాలల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలలో టిసిలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యాధికారి కార్యాలయం వద్ద పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, చిరంజీవి, గౌతమ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోండి

వైసిపి నాయకులు, అధికారులు


లబ్ధిదారునికి సర్టిఫికెట్ అందజేస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం/రాయదుర్గం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని పాత మీసేవ కేంద్రంలో, మండల పరిధిలోని మెచ్చిరి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షురాలు పోరాళు శిల్ప, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వలిబాషా, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, వన్నూరుస్వామి, షబ్బీర్, గోవింద, కో ఆప్షన్ సభ్యులు నజీర్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, రాయదుర్గం పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి, మెచ్చిరిలో సర్పంచి కాపు ఉల్లెమ్మ, వైసిపి నాయకులు నాగిరెడ్డి, మెచ్చిరి చంద్ర, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే జుంజురంపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి విద్యావతి, ఎంపిడిఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : టిడిపి పాలనకు, వైసీపీ పరిపాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కోరారు. శనివారం అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 'జగనన్న సురక్ష' క్యాంపులు ప్రారంభమయ్యాయి. ముందుగా కోర్టు రోడ్డులోని ఆదిమూర్తినగర్ మహిళా స్వయం సహాయ భవనం వద్ద ఏర్పాటు చేసిన క్యాంపులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం లబ్ధిదారులకు పలు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం టవర్‌క్లాక్ వద్ద ఉన్న మునిసిపల్ కాంప్లెక్స్ సెల్లార్, ఎంజీ కాలనీలో జరుగుతున్న 'జగనన్న సురక్ష' క్యాంపులను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ మహమ్మద్ వసీం, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు చింతా సోమశేఖరరెడ్డి, లక్ష్మన్న, ఆర్టీసీ రీజనల్ ఛైర్‌పర్సన్ మంజుల, నగర పాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి, సెక్రటరీ సంగం శ్రీనివాసులు, కార్పొరేటర్లు నాగవినుత, ముంతాజ్‌బేగం, అబూసాలెహా, గూడూరు మల్లికార్జున, లాలూ, సైఫుల్లాబేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : అధికారం కోసమే టిడిపి నాయకులు మరోసారి ప్రజలను ఆశ పెడుతున్నారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని కసాపురం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఇవి చూసి భరించలేక టిడిపి నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారన్నారు. అంతేగాకుండా చేయలేని, అమలు చేతగాని పథకాలు చూపెట్టి ఆశ చూపేందుకు మరోసారి ప్రజల ముందుకు వెళ్తున్నారన్నారు. వారిమాటలు నమ్మకుండా మరోసారి జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాల్మీకి మాధవి, సర్పంచి రాయల్ అనిత, ఎంపిటిసి జ్యోతి, జడ్పిటిసి కదిరప్ప, సింగిల్‌విండో ఛైర్మన్ సుంకిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.మోహన్, ఆర్డీవో రవీంద్ర, తహశీల్దార్ బి.రాము, ఎంపిడిఒ వెంకటరమణ, రూరల్ సీఐ ఓ.మహేశ్వర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామలింగ, వీఆర్వో పవన్ స్వామి, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శింగనమల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నిర్మలాకుమారి తెలిపారు. శనివారం మండలంలోని లోలూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వి నారాయణ, వైసిపి మండల కన్వీనర్ పట్నం నగేష్, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, జెసిఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, ఎంపిటిసి మురార్జీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఓబుళపతి, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దాదాపు 1052 సమస్యలకు పరిష్కారం చూపినట్లు మండల ప్రత్యేకాధికారి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని వేపలపర్తి గ్రామంలో సర్పంచి రంగప్ప అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాజెక్ట్ డైరెక్టర్, బ్రహ్మసముద్రం నోడల్ అధికారి నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి ఖమ్మం చంద్రశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, తహశీల్దార్ బాలకిషన్, ఎంపిడిఒ దాసానాయక్, పంచాయతీ కార్యదర్శి సత్యమ్మ, వీఆర్వో మల్లికార్జున, నాయకులు మంజునాథ్, చంద్రశేఖర్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతురెడ్డి, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి : అర్హులైన లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుకుండా ప్రజల వద్దకే పాలన అందిచేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి కమలా నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, సర్పంచులు లలిత బొమ్మయ్య, హసీనాబీ అతావుల్లా తెలిపారు. శనివారం మండల పరిధిలోని అపిలేపల్లి, బసాపురం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి శ్రీలక్ష్మీ అజయ్‌బాబు, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జెఎసి కన్వీనర్ ఇ.రాము, మాజీ సర్పంచి శివశంకర్‌రెడ్డి, తహశీల్దార్ విజయకుమారి, ఎంపిడిఒ వెంకటనాయుడు పాల్గొన్నారు.

అనంతపురం సిటీ : ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సహాయ, సహకారాలతో రుద్రంపేట పంచాయతీని అభివృద్ధి చేస్తున్నామని సర్పంచి సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్ తెలిపారు. శనివారం రుద్రంపేట పంచాయతీలోని సచివాలయంలో సర్పంచి సుగాలి పద్మావతి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు మహబూబ్‌బీ, నారాయణమ్మ, వార్డు సభ్యులు సరస్వతి, సుభద్రమ్మ, డేరా జ్యోతి, అంజి, శ్రీలత, గోవింద్, భాస్కర్‌రెడ్డి, పద్మావతి, శిరోమణి, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల : మండల పరిధిలోని బండ్లపల్లి, చామలూరు గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ ఛైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ మాట్లాడుతూ జగనన్న సురక్ష అనేది ప్రజలందరికీ కోసం చేపట్టిన ఒక బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్ సురేష్, మండల అధ్యక్షులు నాగేశ్వరావు, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ హరిత రాజగోపాల్, ఎంపిటిసి శంకర్‌యాదవ్, మండల స్పెషలాఫీసర్ మహమ్మద్ రఫీ, మండల విద్యాధికారి కృష్ణయ్య, గ్రామ వాలంటరీలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని బి.యాలేరు గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ఓ బృహత్తరమైన కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేదల జీవితాలను మార్చనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 11 సరిఫికెట్లను అప్పటికప్పుడు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయ్‌కుమార్, తహశీల్దార్ షర్మిల, ఎంపిపి హేమలత, నాయకులు వడ్డుపల్లి నరసింహారెడ్డి, దుబ్బ చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

పుట్లూరు : పేదల జీవితాలను మార్చేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి ఓబులం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయంలో ఏర్పాటు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, తహశీల్దార్ మోహన్‌కుమార్, ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, మండల విద్యాధికారిణి శ్రీదేవి, ఎంపిటిసి నాగర్జున్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సునీత, గ్రామ వాలంటరీలు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల పరిధిలోని ముచ్చుకోటలో ఆర్‌డిఒ మధుసూదన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా ఎవరైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకుంటే తిరిగి పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామకృష్ణ, తహశీల్దార్ లక్ష్మీనాయక్, ఇఒఆర్‌డి కమల, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


అనంతపురంలో లబ్ధిదారురాలికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీం, తదితరులు

బెలుగుప్ప : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే జగనన్న సురక్ష ధ్యేయమని ఎంపిపి పెద్దన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణతోపాటు నోడల్ అధికారి శంకరయ్య అధ్యక్షతన అంకంపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న, సింగిల్‌విండో అధ్యక్షులు శివలింగప్ప, సర్పంచి శాలిబాయి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమన్నారు. ఇందులో రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులు వంటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి.ఓబులేసు, ఎంపిడిఒ రామచంద్ర, డిప్యూటీ తహశీల్దార్ వీరాసాబ్, వీఆర్వో నాగేంద్ర, పంచాయతీ సెక్రటరీ వెంకటేశులు, వైసిపి నాయకులు పాతన్న, రుద్రానంద, శ్రీనివాసరెడ్డి, నరిగన్న, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

గుత్తి : మండలంలోని కొత్తపేట గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని 4వ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, కమిషనర్ జి.శ్రీనివాసులు, ఉప తహశీల్దార్ లలిత, తదితరులు ప్రజలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపి జి.విశాలాక్షి, సర్పంచి ఆర్.గురు మస్తాన్, వైస్ ఎంపిపి ఎస్.తిరుపాలమ్మ, ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపిడిఒ చిత్రా శ్రీనివాసులు, సచివాలయాల కన్వీనర్ వై.సుభాష్‌రెడ్డి, ఎస్.రాముయాదవ్, సుదారాణి, సురేష్, రామకృష్ణ, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్లు బి.పద్మలత, బి.వరలక్ష్మి, కౌన్సిలర్ వి.వరదరాజులు, వైసీపీ జిల్లా నాయకుడు బి.రాజ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : మండలంలోని చందన, లక్ష్మంపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా చందనలో 439, లక్ష్మంపల్లిలో 202 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, యాడికి ఉప సర్పంచి కాసా చంద్రమోహన్, రాగుల పార్వతి, బాలరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్ధిదారులకు ధ్రువపత్రాలు నేరుగా ఇంటి వద్దకే చేరుతాయని తహశీల్దార్ ఉషారాణి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సచివాలయం-1లో జగనన్న సురక్ష క్యాంపులను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాల నుంచి సేకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం 446 లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకటనారాయణ, ఎంపిడిఒ తేజోష్ణ, మండల కన్వీనర్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, నార్పలలో లబ్ధిదారురాలికి సర్టిఫికెట్ అందజేస్తున నాయకులు, అధికారులు